# రాజకీయ జోక్యంతో సంస్థ మనుగడకే ప్రమాదం

- సింగరేణి రక్షణకు నడుంబిగించండి
- కార్మికులకు మిర్యాల రాజిరెడ్డి పిలుపు

కొత్తగూడెం, సెప్టెంబరు17(కెరటం ప్రతినిధి)

సింగరేణి సంస్థలో రోజురోజుకు పెరిగిపోతున్న రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేల జోక్యం వలన సంస్థ ఉనికికే ప్రమాదంగా మారిందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. సింగరేణి సంస్థ నియమ, నిబంధనలకు విరుద్ధంగా పనిచేయాలని అధికారులపై కొందరు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఒత్తిడి తీసుకు వస్తున్నట్లు ఆయన ఆరోపించారు. సంస్థ అభివృద్ధి,విస్తరణ కోసం కాకుండా వ్యక్తిగత పనులు చేయాలని ఇచ్చిన ఆదేశాలను పాటించని అధికారులపై వేటుకు సిద్ధపడటం దుర్మార్గమని ఆయన అన్నారు. సింగరేణిలో జనరల్ మేనేజర్ స్థాయి అధికారులను తీవ్ర పదజాలంతో దూషిస్తున్న కొందరు ఎమ్మెల్యేల తీరును ఆయన తప్పు పట్టారు. గత పాతికేళ్లుగా సింగరేణి స్పోర్ట్స్ కోఆర్డినేటర్ గా గెలిచిన కార్మిక సంఘం సూచన మేరకు నియమించేవారని, ప్రస్తుతం ఎమ్మెల్యేలు సిఫారసులేఖలు ఇవ్వడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. కొత్తగా బదిలీ వర్కర్లుగా సంస్థలో చేరిన ఉద్యోగులను సర్ఫేస్ లో పని కల్పించాలని అధికారులపై ఒత్తిడి చేయడం తగదని హితవు పలికారు. మెడికల్ బోర్డు లో భారీ ఎత్తున అవినీతి జరుగుతున్నదని, అధికారుల పోస్టింగులలో కూడా ప్రజాప్రతినిధుల జోక్యం పెరిగిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల బదిలీలు, ప్రమోషన్లు, క్వార్టర్ల కేటాయింపులో కూడా ప్రజాప్రతినిధులు నేరుగా అధికారులను ఆదేశించడం శోచనీయం అని అన్నారు. సి ఎస్ ఆర్ నిధులు కూడా దుర్వినియోగం అవుతున్నాయని పేర్కొన్నారు. బదిలీ వర్కర్ తో పాటు ఇతర ఉద్యోగ నియామక పత్రాలు ముఖ్యమంత్రి చేతుల మీదగా ఇప్పించడం హాస్యాస్పదమని రాజిరెడ్డి ఎద్దేవా చేశారు. ఇటీవల కాలంలో సింగరేణి సంస్థ చేపట్టే ప్రతి పనిలో ప్రజాప్రతినిధుల జోక్యం వలన అధికారులు స్వతంత్రంగా, నిర్భయంగా సంస్థ అభివృద్ధి కోసం పనిచేయలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ముక్కు సూటిగా, నిబంధనలకు అనుగుణంగా పనిచేసే అధికారులను భయపెట్టి, బురద చల్లి పదవీ నుంచి తప్పించాలని కుట్రలు పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. సింగరేణి సంస్థ మనుగడకు ప్రజాప్రతినిధుల తీరు గొడ్డలి పెట్టుగా మారిందని అన్నారు. ప్రజా ప్రతినిధులను కట్టడి చేయాలని, సంస్థ నియమ నిబంధనల మేరకు నడుచుకునే విధంగా కార్మికులే కదలాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. సింగరేణి సంస్థను ప్రజాప్రతినిధుల భారీ నుండి కాపాడుకోవడానికి కార్మికులు నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు.

## గణనాథుడి సేవలో 25 వసంతాలు పూర్తి..

**ఘనంగా కొత్తగూడెం ఏ పవర్ హౌస్ బస్తి వినాయకుడి సిల్వర్ జూబ్లీ వేడుకలు**



కొత్తగూడెం, సెప్టెంబరు17(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం మున్సిపాలిటి లోని 27 వ వార్డు ఏ పవర్ హౌస్ బస్తి లో ని 25 సంవత్సరల నుండి వినాయకుని పెట్టుకోవడం ఈ సారి శ్రీ వరసిద్ధి విగ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవల్లో భాగంగా మండపం ఎదుట మహిళలు , పురుషులు ప్రత్యక వస్త్రలు ధరించి అందరూ కలిసి నృత్యాలు చేస్తూ హెూరెత్తించారు..చుట్టూ ప్రక్కన ప్రాంతం వారు సైతం అందరిని ఆకర్షించుకున్నట్లు వేడుకలు ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వేముల ప్రసాద్ బాబు, సాయిరి రాజయ్య, సల్మోహన్,జలేంద్ర చరీ, శంకర చరీ,పుట్ట కుమార్, లక్ష్మణ్, వేముల రమేష్, శ్రీనివాస్, మధు,రమేష్, కనకయ్య, రాము, నవీన్, అక్షయ్ పలువురు తదితరులు పాల్గొన్నారు.



# కంపెనీ స్థాయి బాడీ బిల్డింగ్, పవర్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం







కొత్తగూడెం, సెప్టెంబరు17(కెరటం ప్రతినిధి)

కార్పోరేట్ ఏరియా సిఈఆర్ క్లబ్ నందు వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో 11 ఏరియాల నుండి 6 జట్లు పాల్గొన్న కంపనీ స్థాయి బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్ మరియు వెయిట్ లిఫ్టింగ్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిఎం(పర్సనల్) సెక్యూరిటీ కే.శ్రీనివాస రావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి పి.సామ్యూల్ సుధాకర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి పి.సామ్యూల్ సుధాకర్ ప్రారంభ ఉపన్యాసంలో మంచి క్రీడా ప్రతిభతో స్నేహభావంతో క్రీడలలో రాణించాలని, క్రీడలు అనేవి శారీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఉద్యోగులు తమ తమ పనులను నిర్వహిస్తూనే క్రీడలలో ఆసక్తి చూపడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు రెండూ కూడా సమానం అని అందరూ కూడా ఉత్సాహంగా బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్ మరియు వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో జాగ్రతలు తీసుకుంటూ పాల్గొని, సింగరేణి సంస్థ ఉద్యోగులకు అందించే క్రీడా సదుపాయాలను సద్వినియోగ పరచుకొని కోలిండియా స్థాయిలో నే కాకుండా జాతీయ మరియు అంతర్జాతీయ క్రీడలలో కూడా పాల్గొని దేశంతో పాటు సింగరేణి సంస్థ కూడా గర్వపడేలా చేయాలని కోరారు. అనంతరం క్రీడలను ప్రారంభించే సంధర్భం లో ఇంతమంది క్రీడకారులను ఒకే చోట చూడటం సంతోషంగా ఉందని, అయితే ఇందులో మహిళా క్రీడకారులే 40 మంది ఉండటం చాలా సంతోషంగా ఉందని వారిని అభినందించి ఇదే విధముగా మహిళలు అన్ని క్రీడా పోటీలలో కూడా పాల్గొని కోల్ ఇండియా లెవెల్ లో పతకాలు కూడా గెలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి శ్రీ పి.సామ్యూల్ సుధాకర్ తో పాటు జిఎం(పర్సనల్) సెక్యూరిటీ కే.శ్రీనివాస రావు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్‌వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, కార్పొరేట్ సిఎంఓఏఐ అధ్యక్షుడు ఎం.విజయ భాస్కర్ రెడ్డి, సీనియర్ పిఓ అండ్ ఆనరరీ సెక్రటరీ టి.శ్రీనివాస రావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి. పోస్ నెట్, స్పోర్ట్స్ కొ ఆర్డినేటర్ ఏవి.రమేష్ మరియు 11 ఏరియా ల నుండి వచ్చిన స్పోర్ట్స్ కొ ఆర్డినేటర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా స్పెషల్ కంపెయిన్ 4.0 ప్రారంభించిన కొత్తగూడెం ఏరియా జిఎం




కొత్తగూడెం, సెప్టెంబరు17(కెరటం ప్రతినిధి)

సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశానుసారం సింగరేణి వ్యాప్తంగా స్వచ్ఛతా స్పెషల్ కంపెయిన్ 4.0 కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యలయం నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సంస్థ సి అండ్ ఎండి ఎన్ బలరాం దిశా నిర్దేశాలతో సింగరేణి వ్యాప్తంగా ఈ నెల సెప్టెంబర్ 16 వ తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు ప్రిపరేటరీ ఫేస్ (సన్నాహక దశ) స్వచ్చతా పై వివిధ కార్యక్రమానికి పిలుపు నిచ్చారని అన్నారు. అందులో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని అన్ని గనులు, డిస్పెంసరీలలో, డిపార్ట్మెంట్లలో, ఆఫీసులలో ఈ కార్యక్రమం నిర్వహించుకొనున్నామని అన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం క్లీన్లైన్స్ ఆఫ్ సైట్స్ ఫర్ స్పేస్ మేనేజ్మెంట్ అండ్ బ్యూటీఫికేషన్ ఆఫ్ ఆఫీసెస్ అని తెలియజేసారు. అనంతరం అక్టోబర్ మాసం 2వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఇంప్లిమెంటేషన్ పేస్ (ఆచరణ దశ) గా వివిధ స్వచ్ఛత కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పని వద్ద, ఇంటి వద్ద పాటించవలసిన శుభ్రత, ప్లాస్టిక్ నివారణ, ప్రచారము మొదలుగు కారక్రమాలు నిర్వహించబడునని తెలిపారు. అలాగే ఈరోజు స్వచ్చతా ప్రతిజ్ఞ ను చేయించి స్వచ్ఛత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎంతో పాటు జిఎం ఆఫీస్ ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ కే.సౌజన్య, ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ సిహెచ్ సాగర్, ఇంచార్జ్ ఎస్ ఓ టు జిఎం ఎం శ్రీ రమేష్, ఏజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, ఎజిఎం(ఈ%డ%ఎం) వి. దుర్గా ప్రసాద్, ఎజిఎం(ఫైనాన్స్) కే. హన సమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, అధికారులు ఎస్. సదానందం, ఎన్.యోహాన్, తోట. సత్యనారాయణ, ఎం.మురళి, జి.సంఘమిత్ర, బి మాధవ్, కే.శేషాశ్రీ, బి.తౌర్య ఇతర అధికారులు, జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాద బాధితులను పరామర్శించిన నాగా సీతారాములు





కొత్తగూడెం, సెప్టెంబరు17(కెరటం ప్రతినిధి)

భద్రాచలంలో వినాయక నిమజ్జనం చేసి తిరిగి వస్తున్న క్రమంలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో సుజాతనగర్ మండలంలోని లక్ష్మీదేవిపల్లికి చెందిన కొంతమంది గాయపడగా వారిని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి, కొందరిని విద్యానగర్ లోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు బానోత్ కోటేష్ నాయక్ అందించిన సమాచారం మేరకు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ప్రమాదంలో గాయపడ్డ బద్దూ, పరశురామ్, మురళి కృష్ణ, అఖిల్, వీరన్న బాధితులను పరామర్శించారు. బాధితులను అన్ని విధాల అండగ ఉంటామని వారికి మెరుగైన చికిత్స అందిచాలని డాక్టర్ లకు సూచించారు. దైవ కార్యక్రమాల వేళ ఇలా ప్రమాదం జరగడం దురదృష్టకరమని నిమర్జన వేళ భక్తులు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు.

# మట్టిమనుషులను పోరాట యోధులుగా మార్చింది 'ఎర్రజెండా'నే



- నిజాంకు వణుకు పుట్టించిన చరిత్ర తెలంగాణ ప్రజలది
- సాయుధ పోరాట చరిత్ర దేశానికి దిక్సూచి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా
- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా సాయుధపోరాట దినోత్సవం

కొత్తగూడెం, సెప్టెంబరు17(కెరటం ప్రతినిధి)

మట్టిమనుషులను పోరాట యోధులుగా మార్చింది కమ్యూనిస్టుల ఎర్రజెండానేనని, కమ్యూనిస్టులతో మమేకమై నాటి మట్టిమనుషులు సాగించిన వీరోచిన పోరాట ఫలితమే నేటి ప్రజాస్వామ్య తెలంగాణ రాష్ట్రమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. 76వ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జాతీయ జెండాను ఎగురవేసి సాయుధ పోరాట అమరులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సదస్సులు సాబీర్ పాషా మాట్లాడుతూ తెలంగాణలో జరిగిన సాయుధ పోరాటం నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తోందని, దున్నేవాడికే భూమి నినాదం దేశవ్యప్తం చేసిందని కొనియాడారు. మహత్తరమైన, త్యాగపూరితమైన సాయుధ పోరాటాన్ని మతపోరాటంగా చిత్రీకరిస్తూ నేటి ఆర్ఎస్ఎస్ వారసులుగా ఉన్న బీజేపీ లబ్దిపొందే కుట్ర చేస్తోందని విమర్శించారు. తెలంగాణ విలీనంకోసం జరిగిన నాటి సాయుధ పోరాటం నుంచి స్వరాష్ట్రంకోసం జరిగిన తొలిదశ, మలిదశ వీరోచిత పోరాటంలో విజయాలు సాధించిన తెలంగాణ గడ్డపై మతోన్మాదుల అటలు సాగవన్నారు. తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడంకోసం ఆనాటి యావత్ సమాజం కమ్యూనిస్టు యోధులు రావినారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మక్కం మోహియుద్దీన్, బొమ్మగాని ధర్మభిక్షం, చాకలి ఐలమ్మ వంటి వారి నేతృత్వంలో ఉద్యమించిన తీరు ప్రతిఒక్కరికి స్ఫూర్తి అని అన్నారు. తెలంగాణ విముక్తి పోరాటం ప్రపంచ ప్రజా ఉద్యమాలకు ఆదర్శమన్నారు. రజాకారుల రాచరిక పాలన నుంచి తెలంగాణ ప్రజలను రక్షించేందుకు వందల ఏండ్ల చరిత్ర ఉన్న నిజాం రాజును గద్దె దింపిందని, నిజాం స్వాదీనంలో ఉన్న తెలంగాణా భూ భాగాన్ని భారతదేశంలో అంతర్భాగం చేసింది కమ్యూనిస్టుల ఉద్యమేనన్నారు. ఆ మహత్తర పోరాటంలో 4500మంది యువ కమ్యూనిస్టులు ప్రాణాలు కోల్పోయారని, వారి ప్రాణత్యాగ ఫలితంగానే పది వేల గ్రామాలను విముక్తి లభించిందని అన్నారు. పది లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ చేశారని, ఇంత పెద్ద మొత్తంలో భూమిని పంచిన చరిత్ర ప్రపంచంలో ఎక్కడా లేదని, నాడు రైతాంగి పోరాటంలో పంచిన భూముల్లో నేటి పాలకులు మూడో వంతు కూడా పంచలేదని విమర్శించారు. నాటి సాయుధ పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రజాపోరాటాలు ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కె. రాజ్కుమార్, కె. సారయ్య, జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, దమ్మాలపాటి శేషయ్య, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జునావు, భూక్య శ్రీనివాస్, రత్నకుమారి, ధనలక్ష్మి, ధర్మరాజు, యూసుఫ్, మాచర్ల శ్రీనివాస్, మాతంగి టింగయ్య, లక్ష్మినారాయణ, షాహీన్, విజయలక్ష్మి, దార లక్ష్మి, నేరెళ్ళ రమేష్, మిర్యాల రాము, లింగేష్ తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

- మంతపురి రాజుగౌడ్, కాంపెల్లి కనకేష్ పటేల్



కొత్తగూడెం, సెప్టెంబరు17(కెరటం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముందు గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు కోసం కేటాయించినటువంటి స్థలంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు, కొత్తగూడెం మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు పిలుపు మేరకు పాల్వంచ పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ తీవ్ర నిరసన వ్యక్తం వ్యక్తం చేస్తూ పాల్వంచలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి నాయకత్వం వహించినటువంటి పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అప్పటి ముఖ్యమంత్రి తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2023 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ ఆత్మ గౌరవాన్ని సగర్వంగా చాటాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఎదుట స్థలం కేటాయించడం జరిగినదని,. కానీ గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలవడంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ కాంగ్రెస్ నాయకుల కనుసన్నలలో తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తూ, ఢిల్లీ కాంగ్రెస్ నాయకుల అడుగులకు మడుగులు వత్తుతూ వారు ఆదేశించినట్లుగా సచివాలయం ముందర తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు కేటాయించిన స్థలంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడైన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ తల్లిని తీవ్రంగా అవమానపరిచారని, తక్షణమే ఆ ప్రదేశం నుండి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించగానే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని అక్కడి నుండి తొలగించి సగౌరవంగా గాంధీభవన్ కు పంపించి ఆ స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చాటుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల పార్టీ అధ్యక్షులు మల్లెల శ్రీరామమూర్తి, పట్టణ పార్టీ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, భూక్య చందు నాయక్, సంగ్లోత్ రంజిత్, మారుమూళ్ల కిరణ్, వాడపల్లి మహేష్, భూక్యా వీరన్న, పూజల ప్రసాద్, కంచర్ల రామారావు, వల్లపిన్ని వెంకటేశ్వర్లు, భాస్కర్, జమ్ముల రాజశేఖర్, గిద్దలూరి శివసాయి, సాయిరాం, బాలినేని సుధాకర్, బాలినేని దుర్గారావు, జమ్ముల బాలాజీ, సాయి కుమార్, యాకేష్, హరి, దినేష్, రమేష్, రామకృష్ణ (ఆర్కే), పజిల్, కిరణ్, రాపోలు రవి, వలగాని సందీప్, రఘు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన కేసులోవ్యక్తికి జరిమానా

కొత్తగూడెం లీగల్, సెప్టెంబరు17(కెరటం ప్రతినిధి)

ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన వ్యక్తికి జరిమానా విధిస్తూ కొత్తగూడెం రెండవ వాదనపు జ్యుషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కే. సాయి శ్రీ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.... కొత్తగూడెం కూలిలైన్ కు చెందిన ఎమ్. డి. షామా ను కొత్తగూడెం గాండ్ల రాజ%శీ% బస్తికి చెందిన మహమ్మద్ అబ్దుల్ మాలిక్ ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేయగా, అతని తల్లిదండ్రులను అడగగా డెలివరీ అయిన తర్వాత మాట్లాడదామని చెప్పారని, తాను డెలివరీ అయిన తర్వాత కుమారుడు కలిగాక వెళ్లి అడగగా నాకు ఇలాంటి సంబంధం లేదు మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి మీ దిక్కున చోట చెప్పుకోండి అని తెలుపగా కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ వారికి 2012 ఏప్రిల్ 5న ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై జారే బిక్షమయ్య కేసు నమోదు చేసుకోగా, అప్పటి ఎస్సైలు సిహెచ్ మధుసూదన్ రెడ్డి, పి. దేవేందర్ రావు లు దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో ఏడుగురు సాక్షుల విచారణ అనంతరం అబ్దుల్ మాలిక్ పై నేరం రోజువు కాగా 5000 రూపాయల జరిమానా లేదా రెండు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను విశ్వశాంతి నిర్వహించారు. ఎమ్. డి. అబ్దుల్ ఘని (కోర్టు డ్యూటీ ఆఫీసర్) కొత్తగూడెం త్రీ టౌన్ పి. సి.శోభన్ లు సహకరించారు.

## ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు



కొత్తగూడెం, సెప్టెంబరు17(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం బూడిద గడ్డ స్నేహలత సంధ్యలత అనాథ శరణాలయంలో బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం, మన ప్రియతమ భారత దేశ ప్రధాని మంత్రి విశ్వ గురువుగా పిలుచుకొనే నరేంద్ర దామోదర్ దాస్ మోడీ పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి వారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని ఆ భగవంతుని వేడుకున్నారు. తెలంగాణ విముక్తి కై నిజాం నవాబులా దౌర్జన్యాలను ఎదిరించి పోరాడినా దేశ భక్తులకు నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ తిమ్మిరి నరేంద్రబాబు, పైడిపాటి రవీందర్,బుడిగాం రవి కుమార్ ,బిజెపి మహిళా నాయకురాలు బానోత్ విజయలక్ష్మి, పిల్లి రాజేశ్వరరావు, చు0చుపల్లి మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు, యల్లండి పూర్ణచందరావు , వీరగోని వెంకటరమణ, గుమలాపురం సత్యనారాయణ, రాజా మొలి, బానోత్ వీరాన్న, సువర్ణ కంటి మోహన్ రావు గౌడ్, రామారావు, విజయ తదితరులు పాల్గొన్నారు.

## రామవరం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో ఘనంగా ప్రజా పాలన

**జాతీయ జెండా ఆవిష్కరించిన ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్**



కొత్తగూడెం, సెప్టెంబరు17(కెరటం ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టఆత్మకంగా నిర్వహించి తలపెట్టిన ప్రజాపాలన దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ రామవరం శాఖ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% అధికారికంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని చరిత్రత్మక నిర్ణయం తీసుకోవడం వల్ల తెలంగాణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు,రాచరిక పాలన, దొరల దాష్టీకం అంతమై భారత వాణిలో విలీనంతో మొదలైన జయహెూ తెలంగాణ జనని జయకేతం, రాష్ట్ర ప్రజల%శీ%దరికీ. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం శుభాకాంక్షలు తెలియచేశారు. అలాగే భారత దేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15న వచ్చింది కానీ తెలంగాణ లో బ్రిటిష్ వారు దొరల పాలన, పటేళు పట్టావారీలు, జమీందారులు, తెలంగాణ ప్రజలను ననా హింసలు పెట్టేవారు, అప్పుడు అనేక పోరాటాలు చేసిన యోధులు మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రు, సుభాష్ చంద్రబోస్ , పటేర్ తదితర మహా నాయకులు పోరాడి స్వతంత్ర తీసుకొచ్చారు. 1948 వరకు నైజాం పాలన ఉండేది, నిజాం పాల నుండి విముక్తి చేయడం కోసం 13 సెప్టెంబర్, కేంద్ర ప్రభుత్వ బలగాలని పంపడం జరిగింది, నాలుగు రోజుల అనగా సెప్టెంబర్ 17న నిజాం ప్రభుత్వం లొంగిపోయింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ జానీపాషా, హుస్సేన్, హరి సింగ్, సత్యారాజ్ ,జెట్టి మోహ న్, పేంటిరెడ్డ శ్రీను, మల్లారాపు కొమురయ్య, శ్రీనివాస్ నాయక్, ,మూడు మోహన్, గట్టు కుమార్, అయూబ్,ప్రమోద్, శివ, శ్యామ్, శ్రీనివాస్ , సతీష్, సమ్మయ్య, రహిమాన్ మిత్రులు, శ్రేయోభిలాషులు, ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం జేశారు.

# నూతనోత్తేజాన్ని నింపిన నవరాత్రి ఉత్సవాలు






- ప్రతి పల్లె, బస్తి ఆధ్యాత్మికతను సంతరించుకుంది
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- గణపతి శోభాయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే

కొత్తగూడెం, సెప్టెంబరు 17(కెరటం ప్రతినిధి)

గణపతి నవరాత్రి ఉత్సవాలు వయోభేదం లేకుండా ప్రతి ఒక్కరిలో నూతనోత్తేజాన్ని నింపిందని, కలిసికట్టుగా జరుపుకున్న గణపతి ఉత్సవాలు సమాజ హితానికి, సంస్కృతి రక్షణకు ఎంతగానో దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రకాశం స్టేడియంలో జరిగిన గణపతి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని శోభాయాత్రను కూనంనేని ప్రారంభించారు. రైల్వే స్టేషన్ సెంటరులో ఏర్పాటు చేసిన స్వాగత వేదికపై నుంచి వివిధ ప్రాంతాల నుంచి వందలాదిగా నిమజ్జనానికి బయలుదేరిన వినాయక విగ్రహాలకు పూలుచల్లి వీడ్కోలు పలికారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ తొమ్మిది రోజులపాటు ప్రతి పల్లెలో, ప్రతి బస్తీలో ఆధ్యాత్మకత సంతరించుకుందని, ఇది భావితరాలకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. శోభాయాత్ర సందర్బంగా బస్తీలు, గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటలు చోటుచేసుకోకుండా పోలీసుశాఖ పటిష్టమైన బందోబస్తు చేయడం అభినందనీయమని అన్నారు. మున్సిపల్, గ్రామపంచాయతీ శాఖల పనితీరును అయన అభినందించారు. కొత్తగూడెం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసిన గణనాథులు గంగమ్మ వడికి తరలివెళ్లేందుకు జిల్లా నలుమూలల నుండి వస్తున్న విగ్రహాలకు ఘనంగా వీడ్కోలు పలికారు. తొమ్మిది రోజుల పాటు



పూజలు అందుకున్న వినాయకుడు తల్లి గంగమ్మ ఒడికి చేరేందుకు కమిటీ ఆధ్వర్యంలో కొబ్బరికాయ, పూలదండ ప్రతి ఒక్క విగ్రహానికి అందజేశారు. కొత్తగూడెం రైల్వే స్టేషను వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపం వద్ద గణనాథులకు కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కంచర్ల చంద్రశేఖర్ రావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కెవి రంగా కిరణ్, ఉపాధ్యక్షులు ధారా రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి షాబిర్ పాషా, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, నాగ సీతారాములు, బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర కామేష్, ఉత్సవ కమిటీ సభ్యులు లక్ష్మణ్, శ్రీధర్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, భజరంగ్ దళ్ సభ్యులు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# టిజీవోస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు..

**జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన జిల్లా అధ్యక్షులు సంగం వెంకటపుల్లయ్య**

కొత్తగూడెం, సెప్టెంబరు17(కెరటం ప్రతినిధి)

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని పి ఆర్ ఇంజనీరింగ్ కార్యాలయం ఆవరణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీజీవో అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య జాతీయ పతాకం ఆవిష్కరించి నాటి నిజాం రాచరికపు, పాలన, దుష్ట రజాకార్ల పైన జరిపిన పోరాటాలను వివరిస్తూ స్ఫూర్తిని నింపడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ.. రెండు శతాబ్దాలు పైగా బ్రిటిష్ పాలకులపై మహాత్మా గాంధి, నెహ్రూ,వల్లభాయ్ పటేల్,సుభాష్ చంద్రబోస్ తదితరులు ఎందరో జాతీయ నాయకులు, లక్షలాది మంది ప్రజలు కలిసి ఉద్యమం నడిపి, ఎందరో త్యాగాలతో, ఎన్నో పోరాటాలతో మన భారత దేశానికి.. 1947 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్రం తెచ్చుకుని స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటూ ఆనందంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటుంటే.. తెలంగాణ అనబడే హైదరాబాదు రాష్ట్రం.. నిజాం రాచరిక నిరంకుశ పాలనలో, రజాకారుల దౌర్జన్యాలతో , భూస్వాములు, దేశ్ ముఖ్ లు పటేల్,పట్వారిలు పేద ప్రజలతో వెట్టి చాకిరి, హింసలతో.. భయానక వాతావరణం ఉండేది అని వివరించారు. నిప్పు కణిక చాకలి ఐలమ్మ, దొడ్డి



కొమరయ్య, బందగీ, సోయబుల్లాఖాన్, రావి నారాయణ రెడ్డి, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి తో పాటు కమ్యూనిస్టుల సాయుధ రైతాంగ పోరాటం, సంస్థాన్ కాంగ్రెస్, ఆంధ్ర మహాసభలు ఇలా ఎవరి పంథాలో వారు.. పోరాటాలు చేసి, దొడ్డి కొమరయ్య, బందగీ, సోయబుల్లాఖాన్ లతో సహా వేలాది మంది అమరులయ్యారు. మన ఖమ్మం జిల్లాలో సర్దార్ జమలాపురం కేశవరావు, చిర్రావూరి నరసయ్య, నల్లమలగిరి ప్రసాద్ మంచికంటి రాంకిషన్ రావు, దాశరథి సోదరులు తదితరులు ఎందరో..నాయకులు నాయకత్వం వహించి నిజాం రాచరికపు నిరంకుశ పాలకులకు, రజాకారులతో తెగించి పోరాటాలు చేసి బలై పొయ్యారు. ఒక ప్రక్కన ఆవిధంగా పోరాటాలు జరుగుతుండగా.. మరో ప్రక్కన భారత ప్రభుత్వం కేంద్ర హెూం శాఖా మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో 1948 సెప్టెంబర్ 13వ తేదీన నిజాం నిరంకుశ పాలకులు, దుష్ట రజాకార్లపై ఆపరేషన్ పోలో అనే పేరుతో సైనిక చర్య చేపట్టి 3 రోజుల్లోనే అణచి వేయడం జరిగింది.. ఆ వెంటనే 4వ రోజున నిజాం లొంగిపోయి భారత ప్రభుత్వంతో చర్చలు జరిపి.. హైదరాబాద్ సంస్థానాన్ని.. భారత దేశంలో విలీనం చేయడం జరిగింది. అందువలన. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రాంతం ప్రజా పాలనలోనికి రావడం చేత.. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా సెప్టెంబర్ 17న వేడుకలు జరుపుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా.. జాతీయ పతాకం ను ఆవిష్కరణ చేసి.. నాటి పోరాటాలను, పోరాడిన వీరులను గుర్తు చేసుకొని.. అమరులైన వీరులకు ఘన నివాళు లు అర్పించడం జరిగిందని.. వెంకట పుల్లయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో..

పిఆర్ ఈఈ ఎస్.శ్రీనివాస రావు, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, డి.ఈ. లు వి.సత్యనారాయణ, క్రాంతి కుమారి, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కత్తి రమేష్ , గెజిటెడ్ అధికారులు జాస్తి రమేష్ బాబు, బండి వెంకటేశ్వరరావు, దనకొండ నరసింహారావు, నఫీజ్, నిర్మల, నేరేటి రామలక్ష్మి, ఎన్.అనిత, ఎస్.కె.హసీనా, కె.సంతోష్ , ఎం. పవన్, రాకేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే

**• ఏజే రమేష్ ,సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు**




కొత్తగూడెం ణ సెప్టెంబరు17(కెరటం ప్రతినిధి)

సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భూమి, భుక్తి, వెట్టిచాకిరి, విముక్తి కై సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభను స్థానిక మంచిగంటి భవన్లో నిర్వహించారు. వార్షికోత్సవ సభకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షత వహించారు. సభకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ హాజరై మాట్లాడుతూ కమ్యూనిస్టులే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నిజమైన వారసులన్నారు. భూస్వాములకు వత్తాసు పలికే బూర్జువా పార్టీలు సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్నాయనీ, పార్టీలు పోరాట కాలంలో గ్రామసీమలలో దొరలు, దేశ్‌ముఖ్‌లు, జాగీర్‌దార్ల భూములు వేల ఎకరాలను తీసి రైతాంగానికి కమ్యూనిస్టులు పంచిపెట్టారనీ, కౌల్దార్ల బేదఖళ్ళను అరికట్టారనీ, వెట్టిచాకిరీని తుదముట్టించారనీ, ఆడబాపలు, దేవదాసీ వ్యవస్థలను తుదముట్టించారనీ, కులవివక్షను అడ్డుకున్నారనీ, ప్రజా ఉద్యమానికి భయపడి పట్టణాలకు పారిపోయిన భూస్వాములు టోపీలు మార్చి సెప్టెంబర్ 17 తర్వాత ధైర్యం తెచ్చుకుని, మిలిటరీ సహాయంతో రైతుల నుండి భూమిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు గ్రామాలకు వచ్చారనీ, రైతాంగం సాధించుకున్న హక్కుల రక్షణ కోసం కమ్యూనిస్టులు 1951 దాకా ప్రతిఘటన కొనసాగించారనీ, వారి సహాయంతో రైతులు ప్రతిఘటించారన్నారు. బడా భూస్వాముల నుండి లక్షలాది ఎకరాలను కాపాడుకోగలిగారనీ, అటువంటి భూస్వామ్య శక్తులకు అండగా ఉండే పార్టీలకు ఈ పోరాటం నచ్చుతుందని చెప్పలేమన్నారు. అందుకే ఈ పార్టీలు కమ్యూనిస్టుల పాత్రను గుర్తించడానికి నిరాకరిస్తాయనీ,

నైజాం ఫ్యూడల్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం ఆనాడు దేశవ్యాపితంగా ప్రారంభమైన పోరాటాల వెల్లువలో అగ్రభాగాన ఉన్నదనీ అన్నారు. ముఖ్యంగా పున్నప్ర వాయలార్, తెభాగా, వర్లీ, త్రిపుర పోరాటాలు ఈ కోవలోకి వస్తాయనీ, వీటన్నింటిలో కమ్యూనిస్టు పార్టీ ప్రధాన పాత్ర పోషించిందనీ, ఈ పోరాటాలు, సంస్థానాలన్నీ దేశంలో విలీనం కావాల్సిన భూమికను సృష్టించాయనీ, భూ సమస్యను, సమాఖ్య రూపం అవసరాన్ని, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు, కౌల్దారీ రక్షణ చర్యల అవసరాన్ని రాజకీయ ఎజెండాలోకి తెచ్చాయనీ, ఇటువంటి ముఖ్యపాత్ర కమ్యూనిస్టు పార్టీ పోషించినందునే దేశంలో మొదట జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కమ్యూనిస్టులకు బ్రహ్మరథం పట్టారనీ,అత్యధిక మెజార్టీలతో ప్రజాప్రతినిధులుగా గెలిపించారనీ, తెలంగాణలో సైతం అత్యధిక స్థానాలు కమ్యూనిస్టులు పోటీ చేసిన పిడిఎఫ్‌కు దక్కడం యాదృచ్ఛికం కాదన్నారు. కమ్యూనిస్టుల గురించి అవాకులు చవాకులు మాట్లాడేవారు, ఇప్పుడు సెప్టెంబర్ 17 వారసత్వం గురించి వెంపర్లాడుతున్న పార్టీలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవడం మంచిదన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నైజాం ఫ్యూడల్ పాలన అంతమొందించి యూనియన్‌లో విలీనం కావడంలో ముఖ్య పాత్ర నిర్వహించి పాక్షిక విజయాన్ని సాధించిందనీ, రైతాంగం పొందిన భూమి అత్యధికం తిరిగి భూస్వాముల స్వాధీనం కాకుండా నిరోధించగలిగిందనీ, అయితే భూస్వామ్య వ్యవస్థ కూకటివేళ్ళతో పెకలించివేయాలన్న లక్ష్యం తెలంగాణ లోను, దేశంలో ఇంకా మిగిలే ఉందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం జ్యోతి, పార్టీ సీనియర్ నాయకులు ఎం.ఎన్.రెడ్డి , జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ , టౌన్ కమిటీ సభ్యులు డి వీరన్న, సందకూరి లక్ష్మి, జునుమాల నగేష్ , నందిపాటి రమేష్ , విజయగిరి శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరభద్రం, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి కే సమ్మయ్య, నాయకులు వై వెంకటేశ్వరరావు, ఎమ్మెస్ ప్రకాష్ ,ముతేష్, నరసింహారావు, శ్రీను, బాలకృష్ణ, రాములు, రఘు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుల విధులకు ఆటంకం కలిగించి ముగ్గురికి జైలు శిక్ష, జరిమానా

కొత్తగూడెం లీగల్, సెప్టెంబరు17(కెరటం ప్రతినిధి)

పోలీసు అధికారి విధులకు ఆటంకం కలిగించినందుకు జైలు శిక్ష జరిమానా విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ జి భానుమతి మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా.... 2021 ఫిబ్రవరి 14వ తేదీన అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ మధు ప్రసాద్ తన సిబ్బందితో అశ్వరావుపేట మండలం ఊట్లపల్లి గ్రామ సెంటర్ లో నల్లపాడు గ్రామం వైపు వెళ్లే టీ జంక్షన్ వద్ద వాహన తనిఖీ చేసిండగా సాయంత్రం ఐదున్నర గంటలకు వినాయకపురం వైపు వెళ్లి ప్రెజర్ స్కూటీ పై ముగ్గురు వ్యక్తులు వస్తువు వెనుక కూర్చున్న ఇద్దరు ఈ పోలీసు వారు ఎప్పుడు వాహనాల తనిఖీ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు వీరిని బండితో అభివృద్ధి కాళ్ళ చేతులు విరగ్గొడితే ఇంకోసారి తనిఖీ చేయంటూ అదేవిధంగా అతివేగంతో ఎస్సై మధు ప్రసాదను కు డ్యాష్ ఇవ్వగా ఎస్సై మధు ప్రసాద్ క్రీ%శీ%ద పడగా కుడి చేతి మణికట్టు కుడికాలు ఎడమ కాలు వద్ద బలమైన గాయాలు తగలగా అప్పటి కే. ప్రసాద్ రావు అశ్వరావుపేట కానిస్టేబుల్ పాముల వారి గూడెం కు చెందిన గుజ్జు భాను కిరణ్ చవళం దిలీప్ కుమార్ వెస్ట్ గోదావరి జిల్లా పోలవరం మండలం కుంకుల గ్రామానికి చెందిన హర్షవర్ధనం లను అశ్వరావుపేట పోలీస్స్టేషన్లో అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ ఆర్. వెంకట రాజు కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశాడు కోర్టులో 9 మంది సాక్షుల విచారణ అనంతరం పై ముగ్గురికి ఒక సంవత్సరం జైలు శిక్ష, ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసెక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మిర్జాఫీర్దాసి నిర్వహించారు. లైజాన్ ఆఫీసర్ మహమ్మద్ అబ్దుల్ ఘని (కోర్టు డ్యూటీ ఆఫీసర్) అశ్వరావుపేట పిసి భూక్య నాగేశ్వరరావు లు సహకరించారు.

# అసలు వ్యక్తి కి బదులు నకిలీ వ్యక్తి పరీక్ష రాసిన కేసులో యువతికి జైలు శిక్ష జరిమానా

కొత్తగూడెం లీగల్, సెప్టెంబరు17(కెరటం ప్రతినిధి)

అసలుకు బదులు నకిలీ వ్యక్తి 10వ తరగతి పరీక్షలు వ్రాసిన కేసులో యువతికి జైలు శిక్ష, జరిమానా విధిస్తూ కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సాయి శ్రీ మంగళవారం తీర్పు చెప్పారు. కొత్తగూడెం పట్టణానికి చెందిన నీరు కొండ షాహీజీ బాబు చీఫ్ పరీక్షల విభాగం పదవ తరగతి రాంనగర్ కు చెందిన ఎస్ఆర్ డిజిటల్ స్కూలు సెంటర్ నందు ఇన్స్పెక్షన్ చేయు చుండగా బానోతు రమేష్ ఇన్విజిలెటర్ కు అనుమానం రాగా పరిశీలించుచుండగా రూమ్ నెంబరు 19 నందు రాచాబంటి శేషమణి కి బదులు ఈ. అనూష అనే మైనరు పరీక్ష వ్రాయచుండగా అనుమానం వచ్చి విచారించగా దొరికిపోయి నిజము ఒప్పుకున్నదని శేషమణి కి సంబంధించిన హాల్ టికెట్, ఆన్సర్ షీట్ లు జతచేసి బానోతు రమేష్ చీఫ్ సూపర్నెంట్ ఆఫ్ పరీక్షల విభాగం చీఫ్ సూపరింటెండెంట్ కు ఫిర్యాదు చేయగా ఆయన విచారించ గా నేరము ఒప్పుకున్నదని వన్ టౌన్ కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ వారికి 2016 మార్చి 31న నీరుకొండ షాహీజీ బాబు ఫిర్యాదు చేయగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ శ్రీనివాస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తునానంతరం కోర్టులో ఛార్జింగ్ దాఖలు చేశారు. ఐదుగురు సాక్షుల విచారణ అనంతరము రాచబంటి శేషమణి పై నేరం రుజువు కాగా ఏపీ పబ్లిక్ ఎగ్జామ్స్ ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీస్, అన్ ఫెయిర్ మీన్స్ యాక్ట్ ప్రకారము మూడు సంవత్సరాలు జైలు శిక్ష, ఐదువేల రూపాయల జరిమానా, సెక్షన్ 419 ఐపీసీ ప్రకారం ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాస్యూషన్ ను విశ్వశాంతి నిర్వహించారు. కోర్టు లైజాన్ ఆఫీసర్ మహమ్మద్ అబ్దుల్ ఘని ( కోర్టు డ్యూటీ ఆఫీసర్) చుంచుపల్లి కోర్టు పిసి రామకృష్ణ లు సహకరించారు.

# రైతాంగ పోరాటంలో పాల్గొన్న వీరులకు విప్లవ జోహార్లు..

సెప్టెంబరు17(కెరటం ప్రతినిధి)

వీర తెలంగాణ సాయుధ రైతంగా విప్లవ పోరాటంలో పాల్గొన్న వీరులకు నేరేడుచర్ల మండలం పెంచికలదిన్నె గ్రామంలో పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా విప్లవ జోహార్లు అర్పించడం జరిగినది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాట వారోత్సవ జరుపుకుంటుందని అన్నారు 1946 నుండి 1951 వరకు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ప్రారంభమైన పోరాటం రజాకార్లకు భూస్వాములకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఆంధ్ర మహాసభ స్థాపించి భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాటంగా సాగిందని అన్నారు స్వతంత్ర పోరాటం తర్వాత చెప్పుకోదగ్గ పోరాటంగా తెలంగాణ సాయుధ పోరాటం సాగిందని అన్నారు ఈ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య దగ్గరనుంచి సుమారు తెలంగాణ ప్రాంతంలో 4500 మంది కామ్రేడ్స్ మరణించారని అన్నారు.

పది లక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టులు నాయకత్వంలో పేద ప్రజలకు పంచిన చరిత్ర కలిగిన పోరాటం అని ఆయన అన్నారు ఈ పోరాటంలో తెలంగాణ ప్రాంతంలో ఎక్కడ లేని బీజేపీ ఈరోజు అది రెండు మతాలకు మధ్య జరిగిన పోరాటంగా విమోచన దినంగా జరుపుకునేందుకు కుట్రపూరితమైన మోసం చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను సిపిఎం మండల నాయకులు మర్రి నాగేశ్వరరావు పెంచికలదిన్నె గ్రామ కార్యదర్శి అల్వాల శ్రీధర్ బొప్పని రాణమ్మ పాలకూరి రాములమ్మ నందమూరి బాబురావు సుంకరి వెంకటేశ్వరరావు రేబిల్లి బిక్షం ధూబాసి శీను నగిరి శీను జీడిమెట్ల రవి కడెం సైదమ్మ కొదమగుండ్ల సైదమ్మ మడ్డి సైదులు చంచల సత్యం తదితరులు పాల్గొన్నారు.